

సింగపేట ఆదర్శపాఠశాల నూతనభవన ప్రవేశోత్సవ సభలో దానవీరుడు రేబాల లక్ష్మీనరసారెడ్డిగారిని పూలమాలంకృతుని చేస్తున్న దాత కాకాని దశరథ రామిరెడ్డి, ప్రక్కన పాత కలెక్టరు టి. గోపాలరావు.

# ఐదేళ్లలో ఉదయగిరి తాలూకాకంతా విద్యుచ్ఛక్తి

చీకటికోన ఉదయగిరి కాంతిసీమకాబోతుంది. ఆ తాలూకాలో విద్యుద్దీపానికైనా నోచుకోని దిక్కు-దివాణంలేని 79 గ్రామాలకు కేంద్రప్రభుత్వం విద్యుత్తు ప్రసాదించబోతుంది. కేంద్రప్రభుత్వానికిచెందిన గ్రామీణ విద్యుదీకరణ మండలి వారు ఉదయగిరి తాలూకాకొక క్లస్టర్ పథకం మంజూరు చేశారు. ఆ పథకంక్రింద 79 గ్రామాలకు, 66 మజరా గ్రామాలకు విద్యుత్తు లభిస్తుంది. ఐదేళ్లలో పూర్తయ్యే ఈ పథకానికి 67 లక్షలా 84వేలు ఖర్చవుతాయట. రేపు 21 తేది కేంద్ర మంత్రి శ్రీ రామచంద్రన్ ఈ పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు.

అన్ని విషయాల్లో మాదిర్నే విద్యుత్తు విషయంలో కూడా ఉదయగిరిది దౌర్భాగ్య పరిస్థితి. ఈ తాలూకాలో మొత్తం 117 గ్రామాలుంటే, స్వాతంత్ర్యం వచ్చి మూడు దశాబ్దాలైనా, కరెంటుకు నోచుకున్నవి 25 గ్రామాలే. అంటే 25 శాతం గ్రామాలకు మాత్రమే విద్యుత్ సరఫరా ఉంటున్నమాట. ఇది జిల్లా మొత్తమ్మీద తక్కువ శాతం కలిగిన తాలూకా. ఈ క్లస్టర్ స్కీము పూర్తయితే తాలూకాలో మొత్తం 105 గ్రామాలకు విద్యుత్తు లభిస్తుంది. పోగా

## క్లస్టర్ స్కీము వివరాలు

ఏ డజను గ్రామాలో మిగిలిపోతాయి. రాష్ట్ర ప్రభుత్వం తలచుకుంటే ఈ ఐదేళ్లలో ఆ పన్నెండు గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి అందజేయవచ్చు.

అంటే, మొత్తమ్మీద 1984 నాటికి ఉదయగిరి తాలూకా అంతా విద్యున్మయం కాబోతుందన్నమాట, అప్పటికి మిగతా తాలూకాలపరిస్థితి ఎట్లావుంటుందో ఇప్పుడు ఊహించలేముకానీ, ఉదయగిరి మాత్రం తన వెనుకబడినతనాన్ని వదిలించుకొని, మిగతా ప్రాంతంతో సమంగా ముందుకు సాగే అవకాశాలున్నాయి.

జిల్లాలో విద్యుచ్ఛక్తి విషయంలో అన్నిటికన్న వెనుకబడిన తాలూకా ఉదయగిరి అయితే, దాని తర్వాత స్థానం ఆత్మకూరుది. ఆత్మకూరు తాలూకాలోని 112 గ్రామాలకుగాను 36 గ్రామాలకు- అంటే 32.14 శాతం మాత్రం విద్యుచ్ఛక్తి వుంది. అట్లానే, సూళ్లూరుపేట కూడా విద్యుచ్ఛక్తి విషయంలో దరిద్రం అనుభవిస్తోంది. ఆ తాలూకాలోని మొత్తం 156 గ్రామాలకుగాను 53 గ్రామాలకే విద్యుచ్ఛక్తి వుంది. అంటే 33.97 శాతం అన్నమాట. గ్రామీణ విద్యుదీకరణ మండలి ఈ రెండు తాలూకాల మీదకూడా దయపెట్టాలి. ఈ సంస్థ పుణ్యాన్నే 1971లో వెంకటగిరి తాలూకాకొక క్లస్టర్ స్కీము మంజూరై 77 గ్రామాలకు విద్యుత్తు లభించింది. ★

# జిల్లావార్తలు

### చౌకచర్లలో మంచినీటి కటకట

కోవూరు తాలూకా చౌకచర్లగ్రామంలో అప్పుడే నీటికరువు ఏర్పడింది. ఈగ్రామానికి వున్న ఒకేఒక నీటి ఆధారం_చెరువు. దానికి ఈ సంవత్సరం అధికారులు నీళ్లు వదలలేదు. ముదిరిన ఎండల దెబ్బకు చెరువు పూర్తిగా ఎండిపోయింది. ఒకరిద్దరు రైతుల ఇళ్ళలో బావులున్నాయి. కాని, గ్రామ అవసరాలకు అవి ఏమాత్రం సరిపోవు.

ఈ కటకటవల్ల పశువులు మంచినీళ్ళు దొరకక అల్లాడుతున్నాయి. వాటిని నాలుగు మైళ్ళు తోలుకపోతేగాని నీళ్ళు దొరకడం లేదు. ఎంత అవస్థో ఆలోచించండి!

పి. డబ్ల్యు. డి. అధికారులు ఎందువల్ల నీళ్ళు వదలలేదో తెలియదుగాని, ఇప్పటికైనా ఆ చెరువుకు నీళ్ళు వదలకుంటే పశువులుమాడిచస్తాయని హెచ్చరిస్తున్నాం.

### బిట్రగుంట దొంగతనాలు

బిట్రగుంట, బోగోలు ప్రాంతాలలో ఇటీవల దొంగతనాలు జాస్తిగా ఉన్నాయి. మొన్న 8తేది రాత్రి బిట్రగుంటలో ఎ. కె. పడివేలు ఇంట్లో దొంగలు జొరబడి 7వేల రూపాయల నగా నట్రా దోచుకొని పోయారట. ఇంట్లో ఆడవాళ్లు అరిచేసరికి, ఒకరి మెడలోని బంగారు సరుడు లాక్కొని కాలికి బుద్ధిచెప్పారట. వెంటనే పోలీసు

_కొరవ 11వ పేజీలో

## వార్షికోత్సవాలు

### రాపూరు కాలేజి

రాపూరు జూనియర్ కాలేజి వార్షికోత్సవం 10 తేది జరిగింది. ఎమ్మెల్యే శ్రీ నువ్వుల వెంకటరత్నం నాయుడు సభను అధ్యక్షించారు. కాలేజి దాత శ్రీ పి. వి. కృష్ణయ్య విద్యార్థులు రాజకీయ ప్రలోభాలకు దూరంగా వుండాలన్నారు. డాక్టరు సి. ఆర్. రెడ్డి, షేక్ గౌసబాషా తదితరులు మాట్లాడారు. ప్రిన్సిపల్ శ్రీ వి. రాజగోపాలరావు నివేదిక చదివారు.

ఈ కాలేజికి శ్రీ పి.వి. కృష్ణయ్య లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. ఇప్పుడు వడ్డీతో కలిపి లక్షయాభై వేలు అయిందట. ఈ మొత్తం వెచ్చించి భవనాలు కట్టించడానికి అందరూ సిద్ధమే. అయితే రూల్సు ప్రకారం ఈ శుభకార్యం పి. డబ్ల్యు. డి. శాఖ చేతులమీదుగా జరగాలట. అందువల్ల భవననిర్మాణంమూలపడింది. పి.డబ్ల్యు.డి. అధికారులకు మత్తు వదిలితే గాని అది పూర్తి కాదు.

### నెల్లూరు హైస్కూలు

నెల్లూరు మూలపేట ఏనుగు సుందర రామిరెడ్డి మునిసిపల్ హైస్కూలు వార్షి

_కొరవ 11 వ పేజీలో


కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేపు రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

